PRGI NO: TGTEL/25/A2356
# మేకార్తి దినపత్రిక
శనివారం 11-10-2025 | పేజీలు : 5 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక :38 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

## అఫ్ఘన్ గడ్డపై భారత్ వ్యతిరేక చర్యలను అనుమతించం

### తాలిబాన్ విదేశాంగ శాఖ మంత్రి అమిర్ ఖాన్ ముత్తకీ

అఫ్ఘాన్ భూభాగంలో ఇతర దేశాలకు వ్యతిరేకంగా ఎలాంటి కార్యకలాపాలను అనుమతించబోమని తాలిబాన్ విదేశాంగ శాఖ మంత్రి అమిర్ ఖాన్ ముత్తకీ హామీ ఇచ్చారు. ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్న ఆయన మీడియా సమావేశంలో పాక్‌ను ఉద్దేశిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. అఫ్ఘానిస్థానీల ధైర్యసాహసాలకు పరీక్ష పెట్టొద్దని కూడా గట్టి వార్నింగ్ ఇచ్చారు. కాబుల్‌లోని తెహ్రీక్ ఏ తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాదులను టార్గెట్ చేస్తూ పాక్ దాడులకు తెగబడుతున్న నేపథ్యంలో ఆయన ఈ హెచ్చరిక చేశారు.



## నోబెల్ శాంతి బహుమతి ప్రకటన..

### స్పందించిన వైట్‌హౌస్



## ఆర్మీ చేతికి అవిశ్రాంత పక్షి 'మార్ట్‌లెట్.'. దీని ప్రత్యేకత ఏంటీ..?



## దగ్గు మందు వివాదం.. సీబీఐ విచారణ పిటిషన్‌ను కొట్టేసిన 'సుప్రీం'

- దగ్గుమందు కారణంగా మధ్యప్రదేశ్‌లో పలువురు పిల్లలు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే.



## తెలంగాణ డీజీపీ ఎదుట లొంగిపోయిన మావోయిస్టు కీలక నేతలు



## బీసీ రిజర్వేషన్ల అంశంలో దోషి భాజపా: కూనంనేని సాంబశివరావు

- బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టు స్టే ఇవ్వడంతో భాజపా, భారత రాష్ట్ర సమితి నేతలు సంబరాలు చేసుకుంటున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో గెలిచి మోదీకి గిఫ్ట్ ఇస్తాం: భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు

- బీసీలను భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్ మోసం చేశాయని భాజపా తెలంగాణ అధ్యక్షుడు రామచందర్‌రావు విమర్శించారు.

# హైదరాబాద్ అభివృద్ధికి ఏటా రూ.10 వేల కోట్లు: భట్టి విక్రమార్క

- తెలంగాణ రాష్ట్ర వనరులు, అవకాశాలపై ప్రచారం చేసే బాధ్యత నరెడ్కోపై ఉంది.
- హైదరాబాద్ అభివృద్ధి ప్రణాళికలు: ప్రభుత్వం అన్నివైపులా హైదరాబాద్ అభివృద్ధి చెందేలా ప్రణాళికలు చేస్తోంది.
- హైదరాబాద్ అభివృద్ధికి ఏటా రూ.10 వేల కోట్లు కేటాయిస్తున్నారుబి గత రెండేళ్లలో రూ.20 వేల కోట్లు ఖర్చు చేశారు.
- మూసీ నది సుందరీకరణకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది.
- రీజినల్ రింగ్ రోడ్డుతో నగర ముఖ చిత్రాన్ని మారుస్తారుబి ఇది రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను కలుపుతుంది.



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర వనరులు, అవకాశాలపై ప్రచారం బాధ్యత నరెడ్కోపై ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అన్నివైపులా హైదరాబాద్ అభివృద్ధి చెందేలా ప్రభుత్వం ప్రణాళికలు చేస్తోందని చెప్పారు. నరెడ్కో ఆధ్వర్యంలో హైటెక్స్‌లో ప్రాపర్టీ షో నిర్వహిస్తున్నారు. కార్యక్రమాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి భట్టి విక్రమార్క ప్రారంభించారు. నరెడ్కో బ్రౌచర్‌ను వారు ఆవిష్కరించారు. మూడు రోజుల పాటు ప్రాపర్టీ షో కొనసాగనుంది. ఇందులో పలు స్థిరాస్తి సంస్థల స్టాళ్లు ఏర్పాటు చేశారు.
ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. హైదరాబాద్ అభివృద్ధికి ఏటా రూ.10 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు.

## శబరిమల నుంచి దృష్టి మళ్లించేందుకు నటులను టార్గెట్ చేసి..

### సురేష్ గోపి ఆరోపణలు



: కేరళలోని శబరిమల ఆలయంలోని బంగారు విగ్రహాల తాపడం బరువు తగ్గడం ఇటీవల వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై నటుడు, కేంద్ర మంత్రి సురేశ్ గోపి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. శబరిమల అంశం నుంచి దృష్టి మళ్లించేందుకే సినీ ప్రముఖుల ఇళ్లపై దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు.
పాలక్కడ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో సురేష్ గోపి పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీ ప్రధాని కావడమే నాకు ముఖ్యం: మాజీ ఎంపీ అంజన్‌కుమార్

హైదరాబాద్: జూబ్లీహిల్స్ కాంగ్రెస్ టికెట్ దక్కకపోవడంతో అలకబూనిన మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్‌ను ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ బుజ్జగించారు. అంజన్‌కుమార్ ఇంటికి వెళ్లి ఆయనతో మాట్లాడారు. ఏ పరిస్థితుల్లో టికెట్‌ను వేరే వాళ్లకు కేటాయించాల్సి వచ్చిందనే విషయాన్ని ఆయనకు వివరించారు.



## ఈక్విటీ మ్యూచువల్ ఫండ్‌లు తగ్గినా.. దూసుకెళ్తున్న గోల్డ్ ఈటీఎఫ్‌లు



# బీసీలకు 42 % రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలి

**- లేకుంటే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల లో భూస్థాపితం చేస్తాం**
**- బిజెపి మాజీ మండల ధ్యక్షుడు గంట అశోక్**

మేకార్తి దినపత్రిక అక్టోబర్ గంభీరావుపేట ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని బిజెపి మాజీ అధ్యక్షుడు గంట అశోక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద సామాజిక వర్గం బీసీ సామాజిక వర్గం రాష్ట్రంలో గద్దెనెక్కడానికి బీసీ సామాజిక వర్గాన్ని వాడుకొని అసెంబ్లీ ఎన్నికలలో కామారెడ్డిలో ఇచ్చినటువంటి వాగ్దానాన్ని నిలబెట్టుకొని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని కల్లబొల్లి మాటలు చెప్పి గద్దెనెక్కి రెండు సంవత్సరాలు గడుస్తున్న రిజర్వేషన్ పేరుమీద అనేక డ్రామాలు చేసి చివరికి అసెంబ్లీ తీర్మానం చేశామని జీవో నెంబర్ 9ని అమలు చేశామని గవర్నర్ దగ్గర పెండింగ్లో ఉందని ఆ జీవో అమలు కాకముందుకే అమలు కాదని తెలిసి ఉండంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఇస్తామని ఎన్నికల నోటిఫికేషన్ వేసి అనేకమంది బీసీ యువకులు నాయకులు స్థానిక ఎన్నికల్లో వచ్చినటువంటి బీసీ రిజర్వేషన్ ప్రకారం ఎంతగానో ఆర్భాటాలు చేసుకొని ఖర్చుల పాలై చివరికి ఆ జీవో అమలు కాకుండా పోవడంతో బీసీల మనోభావాలు దెబ్బతీయడం కాదా ఇది తెలంగాణ రాష్ట్రంలో బీసీలను అవమానించడంతోపాటు ఖర్చుల పాలు కూడా చేశారు ఈ జీవో అమలు కాదు అని కూడా తెలిసి ఉండి బీసీ సామాజిక వర్గంతో ఆడుకోవడం తప్పు కాదా జిఓ పాస్ కాదని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియదా ఎందుకు మాతో ఇలా చెలగాట మాడారు చెప్పాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద లేదా రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్నటువంటి బీసీ మంత్రులే కానీ ఎమ్మెల్యే కానీ ఎందుకు మౌనంగా ఉండిపోయారు సాధ్యం కాదు అని తెలిసిన హామీను ఎందుకు ఇచ్చారు అని అడగటం లేదు ఇచ్చిన మాట ప్రకారం నలభై రెండు శాతం రిజర్వేషన్ వెంటనే అమలు చేసి ఎన్నికల నోటిఫికేషన్ పెట్టకుంటే రాష్ట్ర ప్రభుత్వం నుంచి వెంటనే వైదొలగాలని లేనియెడల రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నటువంటి బీసీ సామాజిక వర్గానికి చెందినటువంటి మంత్రులను ఎమ్మెల్యేలను



అడ్డుకుంటామని స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భూస్థాపితం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగినది

# సిజెఐ పైన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**- ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలి**
**- జిల్లా ఇంచార్జి మంద కుమార్ మాదిగ**

మే కార్తీ దినపత్రిక అక్టోబర్ 10 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.

భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి .ఆర్ గవాయి పై జరిగిన దాడిని నిరసిస్తూ.. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి దీని వెనుకున్న శక్తులను గుర్తించి శిక్షించాలని విజ్ఞప్తి డిమాండ్ చేశారు. మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా కేంద్రం లో %దీజీ=% భవన్ లో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల జిల్లా సమావేశం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ముక్కపల్లి రాజు మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇంచార్జ్ మంద కుమార్ మాదిగ హాజరై మాట్లాడుతూ సిజేఐ గవాయి పై జరిగిన దాడికి నిరసనగా ఈ నెల 13 న జిల్లా కేంద్రం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన, ఈ నెల 17 న అన్ని మున్సిపాల్,మండల కేంద్రాల్లో నిరసన ప్రదర్శన ఈ నెల 22 న ఛలో హైదరాబాద్ బారి ఎత్తున సక్సెస్ చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కో ఇంచార్జి మల్లిగారి యాదగిరి మాదిగ, విహెచ్



పిఎస్ ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి దండు శంకర్ మాదిగ,ఎమ్ ఎస్ ఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు సామ్రాట్ ప్రకాశ్,ఎం స్ పి సీనియర్ నేత మైస రాములు మాదిగ,సీనియర్ నేత లు సనవాల ప్రసాద్,పిన్నింటి శ్రీహరి,సుంచు రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షుడు ముం డ్రా తీ కృష్ణ మాదిగ,జిల్లా ఉపాధ్యక్షుడు బుడిగే మహేష్ మాదిగ,నాయకులు,ముక్కపల్లి కనకరాజు, చింతకింది పరిశరములు, లక్ష్మీనారాయణ, వడ్లూరి పరశురాం, మొండి రమేష్, ఆదాస్ మహేష్, ముం డ్రాతీ కృష్ణ, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు .

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 10 జనగామ ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.

జనగామ జిల్లా కేంద్రంలో స్థానిక 29వ వార్డు అధ్యక్షులు,కొమ్మూరి అనుచరుడు ఎండీ హర్షద్ (40) మరణించగా విషయం తెలుసుకోని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపి,ఘన నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించినారు.



ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి,జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్,జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గంగం నరసింహరెడ్డి,జనగామ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, డా.రాజమౌళి,మాజీ కౌన్సిలర్లు మెడ శ్రీనివాస్, గాదేపాక రాంచందర్,బోట్ల శ్రీనివాస్, ఎఎంసి డైరెక్టర్ నామాల శ్రీనివాస్,బోట్ల నర్సింగరావు,నర్మెట్ట, తరిగొప్పుల మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజబోయిన లక్ష్మీనారాయణ,వగలబోయిన యాదగిరి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు చెంచారపు కరుణాకర్ రెడ్డి,వంగల మల్లారెడ్డి, జమల్ షరీఫ్, శివరాత్రి కుమార్, బృంగి భాస్కర్, సాదం మధుసూదన్,జగదీష్,చీకుడు వెంకటేష్, బాల్ సింగ్, వివిధ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, మచ్చ ప్రవీణ్,కడారు ప్రవీణ్, పర్వతాలు,స్టాలిన్,జనార్ధన్,గిరిబాబు, యూత్ కాంగ్రెస్ నాయకులు రఘు గౌడ్,పిడుగు రమేష్,రాజు,అరవింద్, మనన్,అజర్ తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు న్యాయమూర్తి సిజెఐ బిఆర్ గవాయి పై జరిగిన దాడికి నిరసన గంభీరావుపేట బందుకు పిలుపు

**- జాతీయ మాలల ఐక్యవేదిక సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం**

మేకార్తి దినపత్రిక అక్టోబర్ గంభీరావుపేట ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో పాటీ రాజం విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టారు కార్యక్రమాన్ని ఉద్దేశించి దోసల చంద్రం మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై దాడికి ప్రయత్నించిన లాయర్ను వెంటనే బార్ కౌన్సిల్ నుంచి అతని మెంబర్షిప్ ను రద్దు చేసి, వెంటనే అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి. అతనిపై చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకోవాలి. సుప్రీంకోర్టు సిజెఐ మీద దాడి ప్రజాస్వామ్యం పై మరియు భారత రాజ్యాంగం పై దాడిగా భావించాలి. ఇలాంటి మతోన్మాదులపై దేశద్రోహం చట్టం కింద కేసు నమోదు చేసి బహిరంగంగా రాకేష్ కిషోర్ ను ఉరితీయాలని కేంద్ర ప్రభుత్వాన్ని జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లక్కం బాబు జిల్లా



అధికార ప్రతినిధి పిట్ల రఘు టేకుమల్ల బాలయ్య తోడేటి సుదర్శన్ టేకుమల్ల రాజు దోసల శంకర్ జీడి వెంకటేష్ ఏడ బోయిన శ్యాంసుందర్ టేకుమల్ల చక్రధర్ గాదం సంకీర్తన్ దుబాసి సతీష్ టేకుమల్ల చరణ్ బండ భాను బండ నిహాల్ గాదం హర్షవర్ధన్ దోసల ఉదయ్ బరిగేల సాత్విక్ దార బాల్ నర్స్ తదితరులు పాల్గొన్నారు

# వేములవాడ లడ్డూ ఘటనపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

మేకార్తి దినపత్రిక అక్టోబర్ వేములవాడ

ఆరాఘటనకు సంబంధించిన సమగ్ర విషయాలు అందజేయాలని టెంపుల్ అధికారులకు ఆదేశం ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలిపిన టెంపుల్ ఈఓ రమాదేవి... లడ్డూపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఫుడ్ సేఫ్టీ అధికారులకు లేఖ రాసినట్టు స్పష్టీకరణ ఎక్కడా ఎటువంటి లోపం జరగలేదని వెల్లడి... అయినా, భక్తుల మనోభావాలను గౌరవించే ప్రక్రియలో భాగంగా కీలక చర్యలు తీసుకుంటున్నట్టు వెల్లడి ఎటువంటి తప్పిదాలు జరగొద్దని... జాగ్రత్తగా ఉండాలని మంత్రి కొండా సురేఖ కీలక సూచనలు. ఆలయ ప్రతిష్టకు సంబంధించిన వ్యవహారాల్లో తప్పుడు ప్రచారం చేసేవారిపై చర్యలు తీసుకోవాలని ఆర్డర్.



# బీసీలకు తీరని అన్యాయం,

**- 14న రాష్ట్ర బంద్ :**
**- బీసీ యువజన సంఘం జాతీయ కార్యదర్శి ఈడుగురాల సురేష్ గౌడ్**
**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిగురు వెంకన్న ముదిరాజ్**



మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి

బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంతో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని బీసీ సంఘం అధినేత ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు 14వ తేదీన రాష్ట్ర బంద్ పిలుపు ఇవ్వడం జరిగింది కాబట్టి జిల్లా మండల కేంద్రము లో బీసీ నాయకులు అందరు బంద్ విజయవంతం చేయగలరు 12వ తేదీన ముఖ్యు ల సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుంది కాబట్టి అందరు రాగలరు ఈ కార్యములో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాకాల శ్రీకాంత్ అధికార ప్రతినిధి మహిపాల్ తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన పల్ల రాజేశ్వర్ రెడ్డి

మే కార్తీ దినపత్రిక అక్టోబర్ 10 ధ సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.



సిద్దిపేట జిల్లా, చిన్న కోడూరు మండలం గంగాపూర్ గ్రామంలో రాష్ట్ర మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తండ్రి ఎర్రోళ్ల విజయ్య మృతి చెందడం జరిగినది.ఈ విషయం తెలుసుకున్న జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి గంగాపూర్ లోని వారి నివాసముకి వెళ్లి విజయ్య చిత్ర పటం వద్ద శ్రద్ధాంజలి ఘటించి ఎర్రోళ్ల శ్రీనివాస్ ని మరియు ఆయన కుటుంబ సభ్యులను కలసి ఓదార్చారు. వారి వెంట జనగామ నియోజకవర్గం తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## అర్షద్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపిన యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి

మే కార్తీ దినపత్రిక అక్టోబర్ 10 జనగామ ప్రతినిధి కర్రోళ్ల నవజీవన్.



జనగామ జిల్లా కేంద్రంలో స్థానిక 29వ వార్డు కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అనుచరుడు అర్షద్ ఊర్ రెహమాన్ (42) ఆనారోగ్యంతో మృతిచెందారు.విషయం తెలిసిన వెంటనే యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి ఉదయం ఫోన్ ద్వారా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, అనంతరం జనగామకు చేరుకుని భౌతికదేహాన్ని దర్శించి పూలమాల అర్పించి ఘన నివాళులు సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “అర్షద్ విశ్వసనీయ కార్యకర్తగా పార్టీకి అంకితభావంతో సేవలందించారు. వారి సేవలు మరువలేనివి” అని తెలిపారు. అలాగే కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పట్టణ మరియు మండల కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నేతలు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలి

**- యువజన మండల అధ్యక్షుడు శేఖర్**

మేకార్తీక్ దినపత్రిక అక్టోబర్ గంభీరావుపేట ప్రతినిధి



గంభీరావుపేట మండల కేంద్రంలోని శుక్రవారం రోజు పాత్రికేయ సమావేశంలో మండల యువజన యువ నాయకులు మాట్లాడుతూ, బీసీలకు అన్యాయం జరుగుతుందని, బీసీ రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలని, అగ్ర కులాలు అంటుకుంటున్నాయని, దీన్ని సహించపోమని, ఎవరు అడ్డుపడిన బిసిరిజర్వేషన్ ఆగదని, తెలంగాణ వచ్చినప్పటినుండి బీసీలకు అన్యాయం జరుగుతూనే ఉందని, ఇప్పుడైనా బీసీలందరూ మేలుకోవాలని యువ నాయకులు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో మండల యువజన బీసీ సంఘం అధ్యక్షుడు దేశెట్టిరాజా శేఖర్, బీసీ సెల్ అధ్యక్షుడు గుర్రం రాజు, మెల్లశ్రావణ్ శ్రావణ్, కొత్తపల్లి భాస్కర్, ,ప్రధాన కార్యదర్శి, ఎక్కాల దేవి చంద్రం, కోశాధికారి, సంతోష్, సంయుక్త కార్యదర్శి బాబు, సలహాదారులు, చంద్ర గౌడ్ వెంకట, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

మేకార్తి దినపత్రిక

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో బూజు పట్టిన లడ్డూల అమ్మకం తేమ ఆరకపోవడంతో బూజు పట్టిన లడ్డూ.. లడ్డూ తీసుకొచ్చే ట్రేల నుంచి దుర్వాసన పవిత్రంగా భావించే లడ్డూ ప్రసాదాన్ని ఇలా అమ్మడంపై భక్తుల ఆగ్రహం



# ఏసీబీకి చిక్కిన గ్రామ పంచాయతీ కార్యదర్శి

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి**



గంగాధర మండలం లోని మధురానగర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి అనిల్ పై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు దాడులు నిర్వహించారు.పంచాయతీ కార్యదర్శి లంచం తీసుకుంటున్నట్టు ఫిర్యాదు రావడంతో.. ఏసీబీ అధికారుల ఉచ్చులో చిక్కినట్లు ప్రాథమిక సమాచారం.వివరాల్లోకి వెళితే ఒక వ్యక్తి దగ్గర మధురానగర్ గ్రామ పంచాయతీ సంబంధిత ఇందిరమ్మ ఇంటి బిల్లు కోసం డబ్బులు రూ.10,000 డిమాండ్ చేసినట్లు సమాచారం. బాధితుడు ఈ విషయాన్ని ఏసీబీ అధికారులకు తెలియజేయగా, వారు ముందస్తు ప్రణాళికతో ట్రాప్ ఏర్పాటు చేసి కార్యదర్శిని లంచం స్వీకరిస్తున్న సమయంలో పట్టుకున్నారు. అధికారిని అదుపులోకి తీసుకుని ఏసీబీ అధికారులు పంచాయతీ కార్యాలయం, శోధనలు నిర్వహిస్తున్నారు. లంచం తీసుకున్న మొత్తం, సంబంధిత పత్రాలు, రికార్డులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మండలంలో పలు గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ ముస్తాబాద్ ప్రతినిధి**



ముస్తాబాద్ మండలంలోని పోతుగల్ లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింలు గారిచే వడ్ల కోనుగోలు కేంద్రాలు ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అన్నారు వరి కోతలు పూర్తిస్థాయిలో మొదలుకాకముందే ఏర్పాటు చేస్తున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు రైతులారా దళారుల ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మి వట్లను మిల్లర్లకు గాని ఇతర దళారులకు అమ్ముకోవద్దు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతి గింజ కొనుగోలు చేస్తుంది మద్దతు ధర చెల్లిస్తుంది ఎవరు అధైర్య పడవద్దు అని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు రైతులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ప్రజల చేతిలో గుణపాఠం తప్పదు

**బీసీ బిల్లుకు చట్ట బద్దత కలిపించిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలనీ బిఆర్ఎస్ పార్టీ తరుపున డిమాండ్**



**మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి**

కేటీఆర్ సేన సోషల్ మీడియా అధ్యక్షులు ఓర్పుల రాములు యాదవ్ బీసీ రిజర్వేషన్ల పేరిట కాంగ్రెస్ మోసం తేటతెల్లమైంది ఇన్నాళ్లపాటు అడ్డగోలు విధానాలతో 42 శాతం హామీ తుంగలో తొక్కారు, రేవంత్ రెడ్డి బీసీలను దారుణంగా మోసం చేశాడు న్యాయస్థానంలో నిలబడని జీఓతో మభ్యపెట్టారు కేంద్రంలో బీజేపీ కూడా వెన్నుపోటు పొడిచింది అందుకే ఎన్నికల ముంగిట బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ మోసం కోర్టు ఆపింది కాంగ్రెస్ పార్టీ తనపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకతను ఎదుర్కోలేక.. ఎన్నికల వాయిదా కోసం బీసీ రిజర్వేషన్ల అంశాన్ని వాడుకుంది బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం తప్పదు ఓరుపుల రాము లు యాదవ్ కేటీఆర్ సేన మానకొండూర్ సోషల్ మీడియా అధ్యక్షులు

# రేపు కోయంబత్తూరుకు కేటీఆర్ ప్రతిష్టాత్మక ఎఫ్ఎంఏఈ నేషనల్ స్టూడెంట్ మోటార్‌స్పోర్ట్స్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా కేటీఆర్

**- విద్యార్థి ఆవిష్కరణలకు ప్రేరణగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్**




**మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి**

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) రేపు కోయంబత్తూర్ కి వెళ్ళనున్నారు. దేశవ్యాప్తంగా వివిధ ఇంజనీరింగ్ కాలేజీల విద్యార్థులు పాల్గొనే ప్రతిష్టాత్మకమైన 10వ ఎఫ్ఎంఏఈ నేషనల్ స్టూడెంట్ మోటార్‌స్పోర్ట్స్ కాంపిటీషన్ 2025 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన రేపు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ కార్యక్రమం కోయంబత్తూరులోని కుమారగురు ఇన్‌స్టిట్యూషన్స్‌లో జరగనుంది.దేశవ్యాప్తంగా ఇంజనీరింగ్ విద్యార్థులు తమ సాంకేతిక ప్రతిభను ప్రదర్శించే ఈ జాతీయ పోటీలలో కేటీఆర్ పాల్గొనడం గర్వకారణంగా భావిస్తున్నారు. యువతలో ఆవిష్కరణా దృక్పథం, టెక్నాలజీ ప్రోత్సాహం, మోటార్‌స్పోర్ట్స్ రంగంలో కొత్త ప్రతిభను వెలికితీసే వేదికగా ఈ కార్యక్రమం నిలుస్తుంది.

# దక్షిణ అయోధ్యకు "నూతన" శోభ

**- భద్రాద్రి రామాలయం అభివృద్ధి పనులకు వేగం పెంచాలి**
**- ఆలయ విస్తరణ,ప్రాకార నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి**
**- టిటిడి ఆధ్వర్యంలో ఖమ్మంలో వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం**
**- సోమవారం స్థల పరిశీలన,త్వరలో పనులు ప్రారంభం**
**- దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్‌తో మంత్రి"తుమ్మల" సమీక్ష**

**అక్టోబరు 10 మేకార్తి దినపత్రిక**

దక్షిణ అయోధ్య భద్రాద్రి సీతారామచంద్రస్వామి ఆలయానికి నూతన శోభ సంతరించుకొనుందని ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించిన భద్రాద్రి ఆలయ అభివృద్ధి పనులపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పనులు శరవేగంగా చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్‌తో పాటు ఆలయ అభివృద్ధి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు దిశ నిర్దేశం చేశారు. ఆయన మాటల్లో ఇలా....

**మాడ వీధుల విస్తరణకు దిశానిర్దేశం...**

"ఆలయ విస్తరణ కోసం భూసేకరణ పూర్తయింది. ఇప్పుడు ఆలయం చుట్టూ ఉన్న మాడ వీధుల విస్తరణ పనులు, ప్రాకార గోడల నిర్మాణాలు తక్షణమే ప్రారంభించాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఆగమశాస్త్ర ప్రమాణాలకు అనుగుణంగా ఆర్కిటెక్ట్ రూపొందించిన డిజైన్లను ఫైనల్ చేసి ఆలయ రూపకల్పనను వేగవంతం చేయాలని సూచించారు.

**ఆగమశాస్త్రానికి అనుగుణంగా రూపకల్పన....**

ఆలయ నిర్మాణంలో ప్రతి అంశం ఆగమశాస్త్రం ప్రకారం ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు. "భద్రాద్రి ఆలయాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం. దీనిలో ఏ దశలోనూ నిర్లక్ష్యం ఉండరాదు" అని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.

**భక్తుల సౌకర్యాలకు ప్రాధాన్యం....**

భక్తులకు వసతి, రవాణా, పార్కింగ్, నీటి సదుపాయాలు వంటి మౌలిక వసతులు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి తుమ్మల సూచించారు. భద్రాద్రి రామాలయం పునరుద్ధరణ పూర్తయిన తర్వాత దేశవ్యాప్తంగా భక్తులను ఆకర్షించేలా ఉండాలని అన్నారు.



**అభివృద్ధి పనులపై నిరంతర పర్యవేక్షణ....**

ఆలయ అభివృద్ధి పనులు సమయ పాలన ప్రకారం సాగుతున్నాయో లేదో నిరంతరంగా పర్యవేక్షించాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ప్రతి దశ పనుల పురోగతిపై అధికారులు సమయానుకూల నివేదికలు సమర్పించాలని సూచించారు. భద్రాద్రి రామాలయం పునరుద్ధరణ పనులు పూర్తయిన వెంటనే అక్కడ విశాలమైన యజ్ఞశాల, రామకోట మాడ వీధులు, ఆధునిక కట్టడాలతో కొత్త చరిత్ర సృష్టించనున్నట్లు ఆయన తెలిపారు.

**రాష్ట్రంలో ఆధ్యాత్మిక పునరుజ్జీవనం లక్ష్యం...**

రాష్ట్రంలోని ప్రాముఖ్యమైన దేవాలయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి తెలిపారు. భక్తుల విశ్వాసాన్ని కాపాడేలా దేవాదాయ శాఖ పనులు పారదర్శకంగా కొనసాగుతున్నాయని, భద్రాద్రి రామాలయం అభివృద్ధి ద్వారా తెలంగాణలో ఆధ్యాత్మిక పునరుజ్జీవనానికి నాంది పలుకుతుందని అన్నారు.ప్రభుత్వం భక్తుల నమ్మకాన్ని కాపాడే విధంగా దేవాదాయ శాఖను పారదర్శకంగా నడిపిస్తోంది. ఆలయాల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను కాపాడుతూ అభివృద్ధిని సమతుల్యంగా కొనసాగిస్తాం" అని మంత్రి స్పష్టం చేశారు.ఖమ్మంలో టిటిడి ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణం తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కోసం మూడు అనువైన ప్రాంతాలను జిల్లా కలెక్టర్ టిటిడి అధికారులకు ప్రతిపాదించినట్లు తెలిపారు. "సోమవారం టిటిడి అధికారులు ఖమ్మం నగరానికి వచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి ఆలయ స్థలాన్ని ఖరారు చేస్తారని మంత్రి తుమ్మల వెల్లడించారు.ఈ కొత్త ఆలయం నిర్మాణం పూర్తయితే ఖమ్మం జిల్లాలో భక్తి, పర్యాటక రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. తిరుమల తత్వం, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో భక్తులకు మరింత దగ్గరగా ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడుతుందని తుమ్మల అన్నారు.

# ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి ఆధ్వర్యంలో న్యాయ అవగాహన శిబిరం

**అక్టోబరు 10, మేకార్తి దినపత్రిక**

ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా, గౌరవనీయ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సంగారెడ్డి చైర్మన్ జి. భవానీ చంద్ర ఆదేశాల మేరకు, జిల్లా న్యాయ సేవ్షాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి బి. సౌజన్య సబిత విబిన్న ప్రతిభావంతుల పాఠశాల, సంగారెడ్డి లో న్యాయ అవగాహన శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు మానసిక ఆరోగ్యం ప్రాముఖ్యత, మానసిక ఒత్తిడి నియంత్రణ పద్ధతులు, సానుకూల దృక్పథం, మరియు చట్టపరమైన రక్షణల గురించి వివరించారు.మానసిక ఆరోగ్యం ప్రతి మనిషి సమగ్ర అభివృద్ధికి పునాది అని, ముఖ్యంగా విద్యార్థులలో ఒత్తిడి నిర్వహణ, ఆత్మవిశ్వాసం పెంపుదల, మరియు సహనం వంటి అంశాలు అత్యంత అవసరమని సూచించారు.అలాగే "మానసిక ఆరోగ్యం శరీర ఆరోగ్యంతో సమానంగా ముఖ్యమైనది" అని హితవు పలికారు.ఆత్మహత్య నిరోధక చట్టాలు, మానసిక సమస్యలపై ప్రభుత్వ సహాయక హెల్ప్‌లైన్‌లు, మరియు అవగాహన కేంద్రాల గురించి కూడా వివరించారు.ఇలాంటి అవగాహన కార్యక్రమాలు మానసిక ఆరోగ్యంపై చైతన్యం పెంచడంలో మరియు సమాజంలో సానుకూల ఆలోచనల పునరుద్ధరణలో ముఖ్యపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మరియు జిల్లా న్యాయ సేవా సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.



# ఆత్మకూర్‌లో గుడుంబా బృందం పట్టుబాటు

**- భార్యాభర్తల అరెస్ట్ 50 లీటర్ల గుడుంబా స్వాధీనం**

**అక్టోబరు 10, మేకార్తి దినపత్రిక**




(10.10.2025) ఉదయం 10.45 గంటల సమయంలో ఆత్మకూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా, పోచమ్మగుడి సమీపంలో ఒక హోండా షైన్ బైక్ (నంబర్ టిఎస్-24-డి-8772) పై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించారు. వారిని వెంటనే ఆపి విచారించగా, వారు నందిగామ గ్రామానికి చెందిన భూక్యా దాసు (45), ఆయన భార్య భూక్యా కళ్యాణి (40) అని తెలిసింది. వీరు ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇంటిలో గుడుంబా కాచుకొని విక్రయిస్తున్నట్లు అంగీకరించారు. ఒక్కో లీటర్‌ను రూ.200కు అమ్ముతామని తెలిపారు. బైక్‌పై వెదికినప్పుడు ఒక సంచిలో, ఒక బ్యాగ్‌లో మొత్తం 25 ప్యాకెట్లుగా (ప్రతి ప్యాకెట్‌లో 2 లీటర్ల చొప్పున) 50 లీటర్ల గుడుంబా దొరికింది. దీని మార్కెట్ విలువ సుమారు రూ.10,000/-గా అంచనా. హోండా షైన్ బైక్‌తో పాటు గుడుంబా ప్యాకెట్లను సీజ్ చేసి, కేసు నమోదు చేసి, భూక్యా దాసు దంపతులను జ్యుడీషియల్ రిమాండ్ కోసం పరకాల మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచినట్లు పోలీసు అధికారులు తెలిపారు. ఆత్మకూర్ పోలీసు స్టేషన్, వరంగల్ కమిషనరేట్

# టాస్మా జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పోల పల్లి సుందర్

**- శ్రీ భాషిత కరస్పాండెంట్ పోల పల్లి సుందర్**

**అక్టోబరు 10, మేకార్తి దినపత్రిక**

శ్రీ భాషిత పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ టస్మా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంలో పాఠశాల లో ఉపాధ్యాయుల అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ కి పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు.పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మా కరస్పాండెంట్ విద్యా రంగంలో నాణ్యమైన విద్యను అందించడంలో ఎల్లప్పుడూ ముందుంటారు అని తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం సృజనాత్మక ఆలోచనలు, ఆధునిక పద్ధతులు ప్రవేశపెట్టి, శ్రీ భాషిత పాఠశాలను ప్రతి రంగంలోనూ ముందంజలో ఉందని తెలిపారు. ఇప్పుడు టస్మా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక కావడం ఆయన కృషి, నిబద్ధతకు లభించిన గౌరవం అని అన్నారు.పాఠశాల కరస్పాండెంట్



పోలపల్లి సుందర్ మాట్లాడుతూ టస్మా వేదికగా జిల్లా స్థాయిలో విద్యా ప్రమాణాల అభివృద్ధి, ఉపాధ్యాయ సంక్షేమం, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి కోసం మరింత కృషి చేయడానికి ఇది గొప్ప అవకాశం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉప్పరపెల్లి పాఠశాలలో సహా చట్టం వారోత్సవాలు

**- సామాన్య ప్రజలకు సమాచార హక్కు చట్టం వజ్రాయుధం**
**- ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ..**
**- విద్యార్థులకు ఆర్టీఐ అవగాహన సదస్సులు..**
**- సమాచార హక్కు రక్షణ చట్టం 2005 వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లేపు ప్రణీత్.**

అక్టోబరు 10,మేకార్తి దినపత్రిక

వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం, ఉప్పరపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సహ చట్టం వార్షికోత్సవాలను సమాచార హక్కు రక్షణ చట్టం సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. సమాచార హక్కు చట్టం 12 అక్టోబర్ నాటికి 20 సంవత్సరాలు పూర్తి అవ్వబోతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం వార్షికోత్సవాలు ఈ నెల 5 నుంచి 12 వరకు నిర్వహించాలని నిర్ణయించి, ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో సహ చట్టం సొసైటీ వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లేపు ప్రణీత్ ఆధ్వర్యంలో పాఠశాలలో 9వ, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సహ చట్టంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ మాట్లాడుతూ: సమాచార హక్కు చట్టం సామాన్య ప్రజలకు వజ్రాయుధమని పేర్కొన్నారు. ప్రభుత్వానికి మరియు ప్రజలకు వారధిగా నిలిచి సమాచారాన్ని ప్రతి పౌరులకు అందించడమే ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశమని, సహ చట్టం వచ్చి 20 సంవత్సరాలు పూర్తి అవ్వబోతున్న ఇంకా చాలావరకు చట్టంపై అవగాహన లేని సమయంలో



ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. అలాగే ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న సొసైటీ సభ్యులను అభినందించారు. సమాచార హక్కు రక్షణ చట్టం 2005 వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లేపు ప్రణీత్ మాట్లాడుతూ: 12 అక్టోబర్ 2005లో అమల్లోకి వచ్చిన సమాచార హక్కు చట్టం ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారుతనం తీసుకువస్తుందని, సామాన్య ప్రజలను శక్తివంతం చేసి అవినీతిపరులను ప్రశ్నించగలిగేలా చేస్తుందని తెలిపారు. విద్యార్థులు కచ్చితంగా సహ చట్టంపై అవగాహన పొంది తమ కుటుంబ సభ్యులకు చట్టం ప్రాముఖ్యత తెలియజేయాలని కోరారు. సమాచార హక్కు చట్టం-2005 లోని అంశాలు,ఆర్టీఐ దరఖాస్తు విధానం,దరఖాస్తుల స్వీకరణ, దరఖాస్తు ఫీజు,ఇవ్వాల్సిన సమాచారం,పీఐవో, ఏపీఐవోల బాధ్యతలు,తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత , శశిధర్, సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, ఉదయ్ కుమార్, సిహెచ్ మాధవి, కె.మాధవి, బి.రమాదేవి, హంస రామకృష్ణ జూనియర్ అసిస్టెంట్ జాహేద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాలక పార్టీల మోసాలకు అడ్డుకట్ట వేయాలి : కెచ్చల రంగారెడ్డి

మేకార్తి దినపత్రిక



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం కావడి గుండ్ల గ్రామం కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలు ప్రజలను మోసం చేస్తూ అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్నాయని సిపిఐ ఎంఎల్ మాసలైన్ రాష్ట్ర నాయకుడు కెచ్చల రంగారెడ్డి విమర్శించారు. కావడిగుండ్ల గ్రామంలో జరిగిన స్థానిక సంస్థల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యల కోసం పోరాడే తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన గ్రామస్తులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ నియోజకవర్గ నీటి సమస్యల పై మంత్రి వివేక్ వెంకటస్వామి కి వినతిపత్రం అందజేసిన ఆవుల రాజిరెడ్డి..

**- మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామికి వినతిపత్రం అందజేసిన ఆవుల రాజిరెడ్డి..**

అక్టోబరు 10,మేకార్తి దినపత్రిక

నర్సాపూర్ నియోజకవర్గ నీటి సమస్యపై చర్యలు ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో సింగూరు జలాలు విడుదల



కావడంతో మంజీరా నది తీరంలో ఉన్న ప్రధాన పైప్‌లైన్ లీకేజీ కారణంగా మిషన్ భగీరథ ద్వారా నర్సాపూర్ నియోజకవర్గానికి తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో, నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీ వివేక్ వెంకటస్వామి హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా, ఆవుల రాజిరెడ్డి గోదావరి జలాలను కోమటిబండ ప్రత్యేక పైప్‌లైన్ ద్వారా శివ్వంపేట సంప్‌కు మళ్లించి, నియోజకవర్గానికి తక్షణమే నీటి సరఫరా ప్రారంభించాలని మంత్రివర్యులను కోరారు. మంత్రివర్యులు వెంటనే స్పందించి, మూడు నుండి నాలుగు రోజుల్లో నీటిని విడుదల చేసేందుకు కావలసిన చర్యలు తీసుకోవాలని ఇంజనీర్-ఇన్-చీఫ్ కృపాకర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ నిర్ణయంతో నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలకు పెద్ద ఊరటనిచ్చే అవకాశం ఉందని ఆవుల రాజిరెడ్డి పేర్కొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గంలో సమస్యలను పరిష్కరించండి

**- జిల్లా కలెక్టర్‌ను కలసి స్థానిక సమస్యలపై వివరించిన మందముల పరమేశ్వర్‌రెడ్డి**



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్, అక్టోబర్ 10,మేకార్తి దినపత్రిక

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా పరిధిలోనీ ఉప్పల్ నియోజకవర్గంలో నెలకొన్న అనేక సమస్యలను పరిష్కరించాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌ఛార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి కోరారు. శుక్రవారం పరమేశ్వర్‌రెడ్డి, కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజుతో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరిని కలిసి వినతి పత్రం అందచేశారు. ఉప్పల్ నియోజకవర్గంలోని ఉప్పల్, కాప్రా మండలలో నెలకొన్న భూ వివాదాలకు సంబంధించిన పలు విషయాలను కలెక్టర్‌కు దృష్టికి తెలియజేశారు. అలాగే ప్రభుత్వ భూములను కబ్జాల నుంచి కాపాడాలని కోరారు. ప్రభుత్వ కార్యాలయాలకు, విద్యా సంస్థలకు కావాల్సిన భూములను కేటాయించాలనీ కోరారు. అనంతరం ఈ అంశాలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.

# ఆత్మకూర్‌లో గుడి, వైన్‌షాప్ దొంగల బృందం పట్టుబాటు

**- పోలీసుల చాకచక్యంతో ఇద్దరు అరెస్టు నగదు, బంగారం, మద్యం బాటిల్స్ రికవరీ**

మేకార్తి దినపత్రిక

ఆత్మకూర్ పోలీసు స్టేషన్ పరిధిలో వరుసగా గుడి, వైన్‌షాప్‌లలో దొంగతనాలు జరిపిన ముగ్గురు సభ్యుల బృందంలో ఇద్దరిని పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి- ఈరోజు ఉదయం 11 గంటల సమయంలో కటాక్షపూర్ చెక్‌పోస్టు వద్ద వాహన తనిఖీల సమయంలో ఇద్దరు యువకులు టూ-వీలర్‌పై వస్తూ పోలీసులను గమనించి పారిపోవడానికి ప్రయత్నించారు. అనుమానం వచ్చిన పోలీసులు వారిని అడ్డుకుని విచారించగా, వారి పేర్లు పాశం ప్రణీత్ (23, డెకరేషన్ వర్కర్, గోపాలపూర్), సారిగొమ్ముల లియో స్పర్జన్ రాజ్ (16, విద్యార్థి, భీమారం) అని తెలిసింది. విచారణలో వారు తమ మిత్రుడు తన్నిముట్టి సాయితో కలిసి దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నారు.

**దొంగతనాల వివరాలు:**

జూన్ 4, 2025: ఆత్మకూర్ మండలం గూడేప్పడ్‌లోని రామాలయం నుండి రూ.1,000 నగదు, వెండి జంజరం, రెండు బంగారు గంటెల పుస్తెలు (మొత్తం రూ.28,000 విలువ) దొంగతనం చేశారు.

జూన్ 24, 2025: దుగ్గొండి మండలం గిర్ని బావి వద్ద వైన్‌షాప్‌లో వెంటిలేటర్ గ్రిల్ పగులగొట్టి రూ.12,000 నగదు, మద్యం బాటిల్లు (సిగ్నేచర్, రాయల్ స్టాగ్, బ్లెండర్స్ ప్రైడ్, చీవాస్ రీగల్) దొంగతనం చేశారు.

**రికవరీ వివరాలు:**

గూడేప్పడ్ రామాలయం కేసు: రూ.1,000 నగదు, వెండి జంజరం, రెండు బంగారు పుస్తెలు (రూ.28,000 విలువ) స్వాధీనం.

**దుగ్గొండి వైన్‌షాప్ కేసు:**

రూ.12,000 నగదు, మద్యం బాటిల్స్,




గ్లామర్ బైక్ (టిఎస్-02-ఎఫ్ఎ-4614) స్వాధీనం.

**పోలీసులు తెలిపిన వివరాలు:**

దొంగతనాల కేసు ఛేదనలో హెడ్‌కానిస్టేబుల్ కె. కుమారస్వామి, కానిస్టేబుల్ కె. శ్రీనివాస్‌లు కీలక పాత్ర పోషించారని ఏసీపీ పరకాల ప్రెస్‌మీట్‌లో తెలిపారు. వారు చూపిన చాకచక్యానికి అభినందనలు తెలిపారు.

# చంద్ పాషా మాతృమూర్తి ఖాతున్ బి మృతదేహానికి నివాళులు

**మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి**



శామీర్ పేట్, అక్టోబర్ 10,మేకార్తి దినపత్రిక

శామీర్ పేట్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు చంద్ పాషా మాతృమూర్తి ఖాతున్ బి మృతి చెందిన విషయం తెలుసుకున్న మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి వారి ఇంటికి వెళ్లి ఖాతున్ బి గారి మృతదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరమర్శించడం జరిగింది.

# బీసీ రిజర్వేషన్ల పై హైకోర్టు విధించిన స్టే కు నిరసనగా నర్సంపేటలో రాస్తారోకో ధర్నా

**- బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**
**- అగ్రవర్ణాల నాయకుల కుట్రలో భాగమే హైకోర్టు స్టే**
**- రాస్తారోకో ధర్నా చేస్తున్న బీసీ నాయకులను పోలీసులు అరెస్ట్**



మేకార్తి దినపత్రిక

తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజిస్ట్రేషన్ల పై హైకోర్టు విధించిన స్టే ను నిరసిస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన పిలుపుమేరకు గురువారం వరంగల్ రోడ్ లో ఉన్న నర్సంపేట పట్టణంలోని తెలంగాణ అమరవీరుల జంక్షన్ లో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నర్సంపేట నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ హైకోర్టు బీసీ రిజిస్ట్రేషన్ల పై స్టే విధించడం అగ్ర కులాల నాయకుల కుట్రలో భాగమేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ల బిల్లును అన్ని రాజకీయ పార్టీలతో అసెంబ్లీలో తీర్మానం చేసి బిల్లును గవర్నర్ కు పంపి రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్లో చేర్చి రిజర్వేషన్లు అమలు చేసే విధంగా బిల్లును కేంద్రానికి పంపడం జరిగిందని కేంద్ర ప్రభుత్వం ఆ బిల్లును పార్లమెంటులో చర్చించకుండా నిర్లక్ష్యం చేయడం జరిగిందని అన్నారు. స్థానిక సంస్థల 42 శాతం రిజర్వేషన్ల జీవో 9ను రద్దు చేయాలని రెడ్డి జాగృతి నాయకులు హైకోర్టులో పిటిషన్ వేయడంతో 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం బీసీ రిజిస్ట్రేషన్లకు వ్యతిరేక కుట్ర జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులాల వారిగా కులగణన చేపట్టి బీసీల జనాభా 56 శాతానికి పైగా ఉందని చట్టబద్ధంగా తేల్చిన అగ్ర కులాల నాయకుల చొరవతో బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా రెడ్డి జాగృతి పేరుతో ద్రోహులు హైకోర్టు లో పిటిషన్ వేసి బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అగ్ర కులాల జనాభా 6 శాతం కూడా లేకున్నా ఈడబ్ల్యూఎస్ తో 10 శాతం రిజర్వేషన్లు ఏలా అమలుచేయటం జరుగిందని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్లు అమలు కావాలంటే రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలకు చెందిన బీసీ నాయకులు పార్టీలకు అతీతంగా పోరాడాలని సూచించారు. అదే విధంగా బీసీ కులాలకు చెందిన వారు పార్టీ జెండాలను పక్కన పెట్టి బీసీ రిజర్వేషన్లను సాధించే వరకు వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఐకమత్యంతో పోరాటం చేసి రిజర్వేషన్లను సాధించుకోవాలని డ్యాగల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలకు బీసీల ఓట్లు కావాలంటే బీసీ రిజర్వేషన్ బిల్లుకు అసెంబ్లీలో మద్దతు తెలపడంతో సరిపోదని బయట కూడా మద్దతు తెలిపితే పార్టీలకు మనగడ ఉంటుందని హెచ్చరించారు. ఇది ఆరంభం మాత్రమే భవిష్యత్తులో బడుగు బలహీన వర్గాలను ఐక్యం చేసుకుంటూ పెద్ద ఎత్తున ఉద్యమం చేసి 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యే వరకు ఆయా పార్టీల్లో ఉన్న బీసీ లు పార్టీ జెండాలను పక్కన పెట్టి పోరాడాలని అన్నారు. రాస్తారోకో ధర్నా చేస్తున్న బీసీ నాయకులను పోలీసులు అరెస్టు చేసి అనంతరం విడుదల చేశారని శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు ముద్రబోయిన రమేష్ ముదిరాజ్ జిల్లా అధికార ప్రతినిధి మరుపల వీరస్వామి కురుమ, జిల్లా సహాయ కార్యదర్శి మట్ట రమేష్ యాదవ్, బీసీ జిల్లా నాయకులు డ్యాగం శివాజీ, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, పట్టణ కార్యదర్శిలు గాండ్ల శ్రీనివాస్, భేతి భాస్కర్, పట్టణ యూత్ అధ్యక్షుడు గోపగాని నాగరాజ్ గౌడ్, దుగ్గొండి మండల అధ్యక్షుడు పొన్నాల మహిపాల్, ఉపాధ్యక్షుడు చొప్పరి భాస్కర్ ముదిరాజ్, యూత్ మండల అధ్యక్షుడు బండారి ఉదయ్ కిరణ్, చెన్నారావుపేట మండల అధ్యక్షులు బర్ల యాకయ్య, మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, కార్యదర్శి చామంతుల రమేష్ ముదిరాజ్, చెన్నారావుపేట టౌన్ మహిళా అధ్యక్షురాలు ముంజ లక్ష్మి, మహిళా ప్రధాన కార్యదర్శి కారుపోతుల శ్రీదేవి మహిళా నాయకురాలు వైనాల రజిత, గొర్రె వినయ్ ముదిరాజ్ శ్రీకాంత్, ల్యాగల ప్రవీణ్ కుమార్, సింగనబోయిన నవీన్ లతో పాటు బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# రూ.15 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు

లాలాగూడ, అక్టోబరు 10,(మేకార్తి దినపత్రిక



సింగిల్ ఫేజ్ నుండి త్రీ ఫేజ్ మీటర్‌కు మార్చేందుకు కన్స్యూమర్ వద్ద లంచం డిమాండ్ చేసిన విద్యుత్ ఏఈ. అందుకు బాధితుడి నుంచి రూ.15,000 లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. శుక్రవారం హైదరాబాద్%-% లాలాగూడ పరిధిలో తాను చేపట్టిన విద్యుత్ కాంట్రాక్టుకు సంబంధించిన స్థలంలో, సింగిల్ ఫేజ్ నుండి త్రీ ఫేజ్ మీటర్లకు మార్చేందుకు, కొత్త ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేసేందుకు కన్స్యూమర్ వద్ద లంచం డిమాండ్ చేసిన ఏఈ భూమిరెడ్డి సుధాకర్ రెడ్డి. బాధితుడి ఫిర్యాదు మేరకు రూ.15,000 లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు తెలియజేశారు.

# కాంతార చాప్టర్ 1 ఈసారి తెలుగు బిజినెస్ ఎంత?




కన్నడ స్టార్ హీరో రిషబ్ శెట్టి లీడ్ రోల్ లో తెరకెక్కిన కాంతార మూవీ ఎలాంటి హిట్ అయిందో అందరికీ తెలిసిందే. చిన్న చిత్రంగా కొన్నాళ్ల క్రితం విడుదలైన ఆ సినిమా పెద్ద విజయం సాధించింది. దాదాపు రూ.400 కోట్లకు పైగా రాబట్టి బాక్సాఫీస్ వద్ద ఓ రేంజ్ లో అలరించింది. ఇప్పుడు అ మూవీకి ప్రీక్వెల్ రూపొందుతోంది.కాంతార చాప్టర్ 1గా వస్తున్న ఆ సినిమా షూటింగ్ ఇప్పటికే కంప్లీట్ అయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతుండగా.. అక్టోబర్ 2వ తేదీన థియేటర్స్ లో విడుదల కానుంది. కన్నడతో పాటు తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, బెంగాలీ, ఇంగ్లీష్ భాషల్లో రిలీజ్ కానుండగా.. రూ.200 కోట్లతో రూపొందించినట్లు తెలుస్తోంది.రూ.16 కోట్లతో నిర్మించిన మొదటి భాగంతో పోలిస్తే.. ప్రీక్వెల్ బడ్జెట్ అనేక రెట్లు ఎక్కువ. ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో బిజినెస్ కూడా అదే రీతిలో జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఏపీ, తెలంగాణలో హక్కుల కోసం దాదాపు రూ.100 కోట్లకు పైగా అమ్ముడుపోయినట్టు సమాచారం. ఇది కొన్ని హీరోల సినిమాల బడ్జెట్ తో సమానం.నైజాంలో రూ.40 కోట్లు, ఉత్తరాంధ్రలో రూ.45 కోట్లు, సీడెడ్ లో రూ.15 కోట్లకు రైట్స్ అమ్ముడైనట్లు ప్రచారం జరుగుతోంది. అయితే తొలి భాగం సూపర్ సక్సెస్ కావడంతో ఆడియన్స్ లో భారీ అంచనాలు ఉన్నాయి. మేకర్స్ కూడా వాటిని ఫుల్ గా పెంచుతున్నారు. అందుకే ప్రీక్వెల్ గా భారీ స్థాయిలో బిజినెస్ జరిగినట్లు అర్థమవుతోంది.అయితే అప్పట్లో కాంతార మూవీకి తెలుగు రాష్ట్రాల్లో బిజినెస్ రూ.2 కోట్లకు పైగా జరిగింది. బ్రేక్ ఈవెన్ టార్గెట్ రూ.2.30 కోట్లుగా ఫిక్స్ అవ్వగా.. కాంతార మూవీ రూ.58.60 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించింది. రూ.29.62 కోట్ల షేర్ ను సొంతం చేసుకోవడంతో సినిమాను రిలీజ్ చేసిన గీతా ఆర్ట్స్ సంస్థ ఓ రేంజ్ లో లాభాలను అందుకుంది.ఇప్పుడు ప్రీక్వెల్ బ్రేక్ ఈవెన్ మార్క్ ను అందుకోవాలంటే రూ.170 కోట్ల గ్రాస్ వసూలు చేయాలని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. పాజిటివ్ మౌత్ టాక్ ఫుల్ పాజిటివ్ గా వస్తే అది సాధ్యమవ్వడం సులభమే. అయితే పవన్ కళ్యాణ్ ఓజీ మూవీ రిలీజ్ అయిన వారం రోజులకు కాంతార ప్రీక్వెల్ రానుంది. మరి ఎలాంటి వసూళ్లు సాధిస్తుందో.. ఎంతటి హిట్ అవుతుందో వేచి చూడాలి.

# మరో ఉద్యోగం వెతుక్కోవాలేమో అనుకున్నా!




కన్నడ బ్యూటీ రుక్మిణీ వసంత్ ఇప్పుడో సంచలనం. వరుసగా పాన్ ఇండియా చాన్సులందుకుంటూ తానో బ్రాండ్ గా వెలిగిపోతుంది. సప్తసాగరాలు చిత్రం తర్వాత సౌత్ లో వచ్చిన అసాధారణ గుర్తింపుతోనే ఇది సాధ్యమైంది. నటిగా ఊహించని అవకాశాలే అందుకుంటుంది. -కాంతార చాప్టర్ 1-డ్రాగన్,-టాక్సిక్- ఇవన్నీ ఆన్ సెట్స్ లో ఉన్న చిత్రాలు. త్వరలో మురగదాస్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న -మద రాసి-తోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. వీటికంటే ముందే కన్నడలో కొన్ని సినిమాలు చేసింది.తెలుగులో -అప్పుడో ఇప్పుడో ఎప్పుడో- అంటూ మరో సినిమా కూడా చేసింది. అమ్మడి అందం , అభినయానికి సౌత్ ఇండస్ట్రీ ఫిదా అయింది. ట్యాలెంట్ తో బ్యూటీ కూడా కలిసి రావడంతో గొప్ప అవకాశాలు అందుకోల్లుతుంది. అయితే ఇలా వరుసగా అవకాశాలు అందుకోవడం తన వరకూ ఓ లక్కీ గాళ్ గానే చెప్పుకొచ్చింది. సప్తసాగరాలు దాటకుండా మరో సినిమా గురించి మాట్లాడం ఎంత మాత్రం భావ్యం కాదంది. ఆ సినిమాతో వచ్చిన గుర్తింపుతోనే కొత్త అవకాశాలెన్నో వచ్చాయంది.ఆ సినిమా గురించి మాట్లాడకుండా మరో సినిమా గురించి మాట్లాడే స్థాయికి తాను ఇంకా చేరలేదంది. అయితే ఆ స్థాయిని దాటి పైకి వెళ్తానని తాను ఎప్పుడూ ఊహించలేదంది. సప్తసాగరాలు తర్వాతే కొత్త అవకాశాలు వచ్చాయంది. %-%ఒకవేళ ఆ సినిమా తర్వాత అవకాశాలు రాకపోయి ఉంటే మరో ఉద్యోగం చేసుకోవాల్సిందే. ఇక్కడే ఉండి అనవసరంగా సమయం వృద్ధా చేసుకోవాలని ముందు నుంచి అనుకోలేదని, ఓ ప్రయత్నం చేద్దామని వచ్చినట్లు తెలిపింది.అదృష్టం కొద్ది అవకాశాలు రావడంతోనే బిజీ నటిగా మారినట్లు తెలిపింది. సాధారణంగా సక్సెస్ వచ్చిన తర్వాత కొందరు కెరీర్ వెనక్కి వెళ్లడానికి ఆలోచిస్తారు. గతాన్ని వర్తమానంతో ముడి పెట్టి మాట్లాడటానికి తడబడతారు . అవసరాలు తీర్చిన ఇండస్ట్రీనే మర్చిపోయిన వారు చాలా మంది ఉన్నారు. కానీ రుక్మిణి వసంత్ మాత్రం అందుకు భిన్నంగా కనిపిస్తోంది. అమ్మడి వ్యాఖ్యల ద్వారా తన లో డౌన్ టూ ఎర్త్ క్వాలిటీ బయట పడుతుంది.

# నాని.. న్యూ కిర్రాక్ లుక్!



నేచురల్ స్టార్ నాని - టాలెంటెడ్ దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ ది ప్యారడైజ్ పై రోజు రోజుకి హైప్ పెరుగుతోంది. దసరా వంటి రా రస్టిక్ హిట్ తర్వాత మళ్ళీ ఈ కాంబినేషన్ కలవడం మాస్ ఆడియెన్స్ కు ఫుల్ ట్రీట్ అందుతుందని చెప్పవచ్చు. గ్లోబల్ స్టాండర్డ్స్‌లో సినిమా ప్లాన్ అవ్వడం వల్ల అంచనాలు రెట్టింపయ్యాయి. 2026 మార్చి 26న వరల్డ్ వైడ్‌గా రిలీజ్ అవ్వబోతున్న ఈ సినిమా నాని కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందుతోంది.ఇప్పటి వరకు మేకర్స్ రా స్టేట్‌మెంట్ గ్లింప్స్, మొదటి లుక్ పోస్టర్ వదిలారు. అవి సోషల్ మీడియాలో రికార్డ్ స్థాయి రెస్పాన్స్ తెచ్చాయి. ఫ్యాన్స్ మాత్రమే కాదు, ట్రేడ్ వర్గాలు కూడా సినిమాపై ప్రత్యేక దృష్టి పెట్టాయి. నాని ఈసారి కేరక్టర్ ప్రెజెంటేషన్‌లో కొత్తగా ఏం చేస్తాడా అనేది అందరి ఆసక్తిని రేకెత్తిస్తోంది.ఇక లేటెస్ట్ గా నాని షేర్ చేసిన లుక్ మాత్రం అంచనాలను మరో లెవెల్‌కు తీసుకెళ్లింది. పొడవాటి గడ్డం, స్టైలిష్ బీనీ క్యాప్, కూల్ గ్లాసెస్‌తో నాని కనిపించిన ఈ లుక్ ఇంటర్నెట్‌లో వైరల్ అవుతోంది. ఆయన ఇంత రగ్డ్ అండ్ మోడర్న్ లుక్‌లో కనిపించడం అభిమానులను ఆశ్చర్యపరిచింది. ఇది నాని కెరీర్‌లోనే బెస్ట్ లుక్.. ఈ లుక్‌లో ఆయన గ్యాంగ్‌స్టర్ వైబ్ స్పష్టంగా కనిపిస్తోంది.. అంటూ సోషల్ మీడియాలో కామెంట్లు వెల్లువెత్తుతున్నాయి.నాని కోసం డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల ప్రత్యేకంగా ఒక బాడీ లాంగ్వేజ్, యాటిట్యూడ్ డిజైన్ చేశారని టాక్. ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌కి తగ్గట్టే లీన్, మసిల్డ్ బాడీతో కనిపిస్తున్న నాని, తన క్యారెక్టర్‌లో పూర్తిగా మెల్ట్ అయినట్లు కనిపిస్తున్నారు. ఈ లుక్ వెనుక ఉన్న కష్టాన్ని ఫ్యాన్స్ గమనించి ఆయన డెడికేషన్‌ని ప్రశంసిస్తున్నారు.ది ప్యారడైజ్ కథ 1980ల కాలంలోని హైదరాబాదు గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్‌లో సాగుతుంది. ఇందులో నాని సరసన కయాదు లోహార్ హీరోయిన్‌గా నటిస్తుండగా, మోహన్ బాబు, రాఘవ జూయల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. టాప్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ స్వరపరుస్తున్నందున, ఆల్బమ్‌పై కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. మొత్తానికి, నాని కొత్త లుక్‌తో ది ప్యారడైజ్ పై హైప్ మాక్సిమమ్ లెవెల్‌కి చేరుకుంది. ఈ సినిమా నాని కెరీర్‌లో ఒక బిగ్ హిట్ గా నిలుస్తుందనే నమ్మకం అభిమానుల్లో ఉంది. మరి రాబోయే అప్డేట్స్ ఎలాంటి అంచనాలను క్రియేట్ చేస్తాయో చూడాలి.

# మాస్ రాజా తో క్లాసిక్ డైరెక్టరా?



జయాపజయాలతో సంబంధం లేకుండా మాస్ రాజా ఫుల్ స్పీడ్ లో ఉన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం మాస్ జాతరలో నటిస్తున్నాడు. ఈ సినిమా సెట్స్ లో ఉండగానే కిషోర్ తిరుమల దర్శకత్వంలో మరో కొత్త ప్రాజెక్ట్ పట్టాలెక్కించారు. ప్రస్తుతం ఈ రెండు సినిమా షూటింగ్ లతో రవితేజ బిజీగా ఉన్నాడు. వాటితో పని లేకుండా ఇంట్రెస్టింగ్ స్టోరీలు వస్తే వాటిని లాక్ చేసి పెడుతున్నారు. రైటర్లు..డైరెక్టర్లు ఇలా రెండు రకా లుగా వస్తోన్న స్టోరీల్లో నచ్చిన వాటిని లాక్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కళ్యాణ్ శంకర్ తో పాటు ఓ తమిళ దర్శకుడు కథకు కూడా ఒకే చెప్పినట్లు ఇప్పటికే ప్రచారంలో ఉంది.ఇద్దరు చెప్పిన స్టోరీలు నచ్చడంతో చేద్దామనే మాట కూడా ఇచ్చినట్లు వినిపిస్తోంది. తాజాగా రవితేజ కాంపౌండ్ లో క్లాసిక్ డైరెక్టర్ శివ నిర్వాణ కూడా చేరడం ఆసక్తికరంగా మారింది. ఇటీవలే రవితేజకు ..శివ ఓ థ్రిల్లర్ స్టోరీ వినిపించాడుట. నచ్చడంతో ఆయన కూడా ఒకే చెప్పినట్లు సన్నిహిత వర్గాల నుంచి తెలి సింది. ఈ ప్రాజెక్ట్ ను నిర్మించడానికి మైత్రీ మూవీ మేకర్స్ ముందుకొస్తున్నట్లు సమాచారం. దీంతో రవితేజ-శివ నిర్వాణ కాంబో ఆసక్తికరంగా మారింది. డైరెక్టర్ గా శివ కు ప్రత్యేకమైన ఇమేజ్ ఉంది.ఆయన క్లాసిక్ స్టోరీల డైరెక్టర్ . నిన్నుకోరి,మజలి,ఖుషీ, లాంటి చిత్రాలతో తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ ని క్రియేట్ చేసుకున్నాడు. నానితో చేసిన .టక్ జగదీష్. తో కొత్తగా ట్రై చేసినా వర్కౌట్ అవ్వలేదు. దీంతో మళ్లీ తనకు కలిసొచ్చిన లవ్ స్టోరీ ల వైపే వెళు _న్నట్లు ప్రచారంలోకి వచ్చింది. ఈ నేపథ్యంలో మళ్లీ నాగ చైతన్య తో మరో సినిమా చేస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. నాగ చైతన్య తదుపరి చిత్రం కూడా శివతోనే ఉంటుందని వార్తలొచ్చాయి. ఇంతలోనే రవితేజ పేరు తెరపైకి రావడం ఆసక్తికరం.రవితేజ మాస్ ఇమేజ్ కు శివ పూర్తి కాంట్రాస్ట్. థ్రిల్లర్ జోనర్ అంటే శివకు కూడా ఇదే తొలిసారి. ఈజానర్లో ఆయన ఇంత వరకూ సినిమాలు చేయలేదు. ఇదే నిజమైతే ఓ కొత్త ప్రయత్నం చేస్తున్నట్లే. అయితే ఈ కాంబో చేతులు కలపడానికి మరింత సమయం పడుతుందా? లేదా? అన్నది రవితేజ చేతుల్లో పని. శివ కంటే ముందుగానే కల్యాణ్ కృష్ణ, తమిళ్ డైరెక్టర్లు క్యూ లో ఉన్నారు. వాళ్లను హోల్డ్ లో పెట్టి శివతో రవితేజ ముందుకెళ్తేనే 2026 కల్లా పూర్తవుతుంది. లేదంటే? ఆ సినిమా గురించి ఇప్పట్లో ఆలోచించాల్సిన పనిలేదు.

# బాలయ్య హీరోయిన్ ఫ్యామిలీని చూడండి



సరిగ్గా పదేళ్ల క్రితం 'కంచె' సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ ప్రగ్యా జైస్వాల్. అంతకు ముందే తెలుగులో ఒక సినిమా, తమిళ్‌లో ఒకటి, హిందీలో ఒకటి సినిమాలు చేసినా కూడా రాని గుర్తింపు కంచె సినిమాలో నటించి నందుకు గాను వచ్చింది. కంచె సినిమా తర్వాత ప్రగ్యా జైస్వాల్ స్టార్ హీరోయిన్‌గా మంచి గుర్తింపు దక్కించు కుంటుందని అంతా భావించారు. కానీ కంచె తో వచ్చిన సక్సెస్‌ను, గుర్తింపును ఆమె సద్వినియోగం చేసుకోవడంలో విఫలం అయింది. అంతే కాకుండా ఆ తర్వాత చేసిన సినిమాలు చిన్నా చితకా సినిమాలు కావడంతో పాటు, అవి పెద్దగా విజయాన్ని సొంతం చేసుకోక పోవడంతో ప్రగ్యా జైస్వాల్ ఆ తర్వాత పెద్దగా స్టార్‌డం పెరగలేదు అనే అభిప్రాయంను సినీ విశ్లేషకులు వ్యక్తం చేస్తూ ఉంటారు.ప్రగ్యా జైస్వాల్ గత పదేళ్లుగా సినిమాలు చేస్తూనే ఉంది. కానీ ఆమె చేస్తున్న సినిమాలు ఆశించిన స్థాయిలో విజయాలను అందుకోవడం లేదు, అంతే కాకుండా ఆమెకు గుర్తింపు తెచ్చి పెట్టే విధంగా మంచి ఆఫర్లు సైతం ఆమె దక్కించుకోవడం లేదు. అందుకే కంచె స్థాయిలో ఇప్పటి వరకు ఆమెకు మరే సినిమా కూడా స్టార్‌డం తెచ్చి పెట్టలేదు. వచ్చిన చిన్నా చితకా ఆఫర్లను ఆమె అంగీకరించడం తప్పుడు నిర్ణయం అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తూ ఉంటే, ప్రగ్యా కు అందం ఉన్నా లక్ లేకపోవడం వల్లే ఆఫర్లు ఎక్కువ రావడం లేదు అని అంటున్నారు. బాలకృష్ణతో ఇప్పటికే రెండు సినిమాలు చేసిన ఈమె మరిన్ని సినిమాలు స్టార్ హీరోలతో చేస్తే అప్పుడు కాస్త బిజీ అయ్యే అవకాశాలు ఉన్నాయి అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు.సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలిచే ప్రగ్యా జైస్వాల్ ఈసారి తన ఫ్యామిలీ ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలిచింది. అంతకు మించి తన తండ్రి పుట్టిన రోజును జరపడం వల్ల వార్తల్లో నిలిచింది. ఆకట్టుకునే అందంతో పాటు, అభినయం ఈమె సొంతం అని ఎప్పటికప్పుడు నెటిజన్స్ అంటూ ఉంటారు. కానీ ఈమెకు మాత్రం అంత స్థాయిలో గుర్తింపు మాత్రం దక్కలేదు. ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో ఈమె అందాల ఆరబోత ఫోటోలు ఎక్కువ అవుతున్నాయి. కనుక ముందు ముందు ఈమెకు మళ్లీ స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు రావచ్చు అనే అభిప్రాయంను చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా ప్రగ్యా జైస్వాల్ యంగ్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు అందుకోవచ్చు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.తాజాగా సోషల్ మీడియా ద్వారా ప్రగ్యా జైస్వాల్ షేర్ చేసిన ఈ ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. చిన్న ఫ్యామిలీతో ప్రగ్యా తన సంతోషాన్ని ఇలా పంచుకుంది. సాధారణంగానే అమ్మాయిలకు తండ్రులు చాలా ఎమోషన్ అంటారు. ప్రగ్యా షేర్ చేసిన ఈ ఫోటోలను చూస్తూ ఉంటే తండ్రితో ఆమెకు ఉన్న అనుబంధం ఏంటో అర్థం అవుతుంది. అంతే కాకుండా ఆమె తన కుటుంబ సభ్యులను ఎక్కువగా సోషల్ మీడియా ద్వారా చూపించదు. ఈసారి చూపించడం వల్ల అందరి దృష్టిని ఆకర్షించింది. సోషల్ మీడియాలోనే కాకుండా మెయిన్ స్ట్రీమ్ మీడియాలోనూ ప్రస్తుతం ఈ ఫోటోలు, ప్రగ్యా జైస్వాల్ గురించి చర్చ జరుగుతోంది. ప్రగ్యా జైస్వాల్ మరో పదేళ్లు ఇండస్ట్రీలో కొనసాగాలని, రాబోయే పదేళ్లు ఈ అమ్మడు బిజీగా ఉండాలని అంతా కోరుకుంటున్నారు. మరి అది సాధ్యమేనా చూడాలి.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com